

బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ, నాయకులు



బీజేఆర్ నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ హేమలత

చిరస్మరణీయుడు జగ్జీవన్‌రామ్

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 5 : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బన్సీలాల్‌పేట్‌లోని బీజేఆర్ నగర్, కీస్ బ్లాక్స్, చాచానెహ్రూనగర్, ఐడీహెచ్ కాలనీ, బన్సీలాల్‌పేట్ కమాన్ వద్ద కార్పొరేటర్ కే.హేమలత లక్ష్మిపతి నివాళులర్పించారు. న్యూబోయిగూడలోని ఐడీహెచ్ కాలనీలో అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కాలనీ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, కార్యదర్శి బి.దయానంద్ నివాలులర్పించారు. కీస్ బ్లాక్స్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, రాజేందర్, రాజు, దేవేందర్, దేశపాక శ్రీనివాస్, కుమార్ యాదవ్, గోపి, విజయ్‌శంకర్, కాలనీ అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు. బోయిగూడ, బన్సీలాల్‌పేట్‌లో పీసీసీ కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ హాజరై నివాళులర్పించారు.

- సికింద్రాబాద్, ఏప్రిల్ 5: సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.
- ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీతాఫల్‌మండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అసోసియేషన్ అధ్యక్షుడు నందారం సీతారాం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం విగ్రమానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వీఆర్ ప్రసాద్, కె.విద్యాసాగర్, భాస్కర్ గిరి, ఏడుకొండలు, జీవీ కృష్ణ, ప్రసాద్ రావు, గోవర్ధన్, బాబూ రావు, లక్ష్మి, లలిత, చలపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.
- సీతాఫల్‌మండి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి అభిషేక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలకలగూడ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదం సంతోష్‌కుమార్, రవి, సాయి మధుకర్, పవన్, అనిల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.
- కంటోన్మెంట్, ఏప్రిల్ 5: బాలంరాయి, పికెట్ చౌరస్తాల్లోని జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, నేతలు నివేదిత, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి ఆశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి ఇటుక శ్రీ కిషన్ మాదిగతో పాటు రసూల్‌పురాలో టీఎన్ శ్రీనివాస్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ.. పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా జగ్జీవన్‌రామ్ కొనసాగించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు అనితాప్రభాకర్, పాండుయాదవ్, నళిని కిరణ్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్, భాస్కర్, మోని, ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కల్యాణ్, కాంపల్లి శ్రీకాంత్, సాగర్, బండి రాజు, బాబేందర్‌తో సహా పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.
- అడ్డగుట్ట, ఏప్రిల్ 5 : అడ్డగుట్టలోని బాబూ జగ్జీవన్ రామ్ (బీజేఆర్) భవనంలో అరుంధతి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- బేగంపేట్, ఏప్రిల్ 5: రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని రాణిగంజ్ అడవయ్య క్రాస్ రోడ్డు, అంబేద్కర్‌నగర్ డబుల్ బెడ్‌రూంల వద్ద ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తలతో పాటు బస్తీ వాసులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతాశోభన్‌రెడ్డి



పికెట్ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్

బీజేఆర్ భవనంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్



ఓయూలో.. ఉస్మానియా యూనివర్శిటీ రిసెర్చ్ స్కాలర్ వీరమళ్ల రామ్ నర్సింహ గౌడ్



కంటోన్మెంట్‌లో.. రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

- ఉస్మానియా యూనివర్శిటీ, ఏప్రిల్ 5: డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే శోభన్‌రెడ్డి శాంతినగర్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఉస్మానియా యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్ వీరమళ్ల రామ్ నర్సింహ గౌడ్ జగ్జీవన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, చరణ్, రాజేందర్, శశి, బాలు నాయక్, గణేశ్, వెంకటేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

అడవయ్య చౌరస్తాలో.. మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్ తదితరులు

పికెట్ చౌరస్తాలో.. శ్రీ గణేశ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు శ్రీ గణేశ్, తదితరులు

బోయిగూడలో.. పీసీసీ కార్యదర్శి కోట నీలిమ

బాలంరాయి క్రాస్‌రోడ్‌లో.. ఎమ్మార్పీఎస్ నేతలు ఆశోక్ మాదిగ, ఇటుక శ్రీకిషన్ మాదిగ, తదితరులు

ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. అధ్యక్షుడు ఈఆర్ బాల్‌రాజు, మిలటరీ రమేశ్, సుదర్శన్, వెంకటేశ్, కేఎం.బాలకృష్ణ, బాబు, మల్లేశ్, శేఖర్

పికెట్ చౌరస్తాలో.. బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, బీఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్‌నగర్ బస్తీలో.. ఆలయ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సి.సంతోష్ యాదవ్, నాయకులు నారాయణ, తదితరులు

పికెట్ చౌరస్తాలో.. బీఆర్ఎస్ నాయకులు, ఆలయ పాలక మండలి సభ్యుడు చొల్లేటి రమేశ్, ముప్పిడి మధుకర్, బీఆర్ఎస్ నాయకులు

బోయిన్‌పల్లిలోని చిన్నతోకట్టలో.. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

రసూల్‌పురాలో.. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, తదితరులు

కీస్ బ్లాక్స్‌లో.. బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, తదితరులు

బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

వైభవంగా శ్రీశక్తి కళాశాల వార్షికోత్సవం

వార్షికోత్సవంలో పాల్గొన్న సినీనటి అమల, సీఐఐ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ భారత్ బయోటెక్ శ్రీసాయి ప్రసాద్ తదితరులు

బేగంపేట్ ఏప్రిల్ 5: శ్రీశక్తి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఐహెచ్ఎం 30 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. బేగంపేట్‌లోని రమదా మనోహర్ హోటల్‌లో జరిగిన ఈ వేడుకలకు ప్రముఖ సినీనటి, కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ అండ్ మీడియా డైరెక్టర్ అక్కినేని అమల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆమెతో పాటు సీఐఐ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ భారత్ బయోటెక్ శ్రీసాయి ప్రసాద్, శ్రీశక్తి గ్రూప్ చైర్మన్ డీవీ మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమల మాట్లాడుతూ.. శ్రీశక్తి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో విద్యార్థులకు అత్యుత్తమమైన కోర్సులను అందిస్తూ ఎంతోమందికి ఉపాధి కల్పించడంలో ముందంజలో ఉందని ప్రశంసించారు. ఈ క్రమంలో సంస్థలో సుదీర్ఘంగా పని చేస్తున్న ఉద్యోగులను సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరితో పాటు వృత్తి నైపుణ్యాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశక్తి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యపింజల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలంటూ పూజలు

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు కోసం ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న జిల్లా సాధన సమితి నేతలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 5: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు కోసం జిల్లా సాధన సమితి సభ్యులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు శుక్రవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సికింద్రాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో నూతన జిల్లా ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. జిల్లా ఏర్పాటైన అనంతరం అమ్మవారికి 1116 కొబ్బరి కాయలు సమర్పిస్తామని అమ్మవారికి మొక్కుకున్నట్లు చెప్పారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన హర్యానా గవర్నర్ కేంద్రమంత్రి, ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని వివరించారు. తాము చేపట్టిన జిల్లా సాధన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి సానుకూల మద్దతు లభిస్తుందని చెప్పారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు అవుతుందనే పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ పూజల్లో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్ రాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, సభ్యులు కృష్ణ ముదిరాజ్, అశోక్, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్ పోటీల్లో 'గాంధీ వైద్య కళాశాల' విద్యార్థుల ప్రతిభ

విజేతలను అభినందించిన కాళోజీ హెల్త్ వర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మోహన్‌దాస్

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 5: మెడికల్ కళాశాల అథ్లెటిక్ పోటీల్లో గాంధీ వైద్య కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఏప్రిల్ 3,4 తేదీల్లో కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ కాలేజీ మైదానంలో ఇంటర్ మెడికల్ కాలేజీ అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు. మెడికల్, డెంటల్, హోమియో, ఫిజియో, యునాని, ఆయుశ్‌కు చెందిన పలు వైద్య కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అందులో సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు రన్నింగ్, లాంగ్‌జంప్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో పోటీల్లో విజయం సాధించారు. విజేతలైన దేవేందర్, స్నేహిత్, శశాంక్, జాహ్నవి, సాధిక్‌ను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బి.కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌కుమార్, గాంధీ మెడికల్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వేణు అభినందించారు.

భద్రతా బలగాల ఫ్లాగ్ మార్చ్

కంటోన్మెంట్, ఏప్రిల్ 5: రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు బయపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసులు, అధికారులు ప్రజలకు భరోసా కల్పించే చర్యల్లో భాగంగా శుక్రవారం బోయిన్‌పల్లి పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఎస్సై రాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్లాగ్ మార్చ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడుగుడుల దేవాలయం చౌరస్తా, కంసారిబజార్, జయనగర్, ఆర్యసమాజ్, వీఆర్ ఆస్పత్రి, సీతారాంపురం, హస్మత్ పేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి, ఆర్ఆర్ నగర్, మల్లికార్జున కాలనీ, దుబాయ్ గేట్‌తో పాటు మహాత్మానగర్ ప్రాంతాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి ఎస్సైలు శివశంకర్, నాగేంద్రబాబుతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

సీతాఫల్‌మండి, ఏప్రిల్ 5: సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాడు. సికింద్రాబాద్ నియోజకవర్గ సీతాఫల్‌మండి డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు జలంధర్ రెడ్డితోపాటు ఇతర నాయకులు, కార్యకర్తలు గాంధీభవన్‌లో ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఆదం సంతోష్ సాదరంగా ఆహ్వానించారు.

అలరించిన సంగీత విభావరి

వంశీ మోహనరాగాలు సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన 14 గంటల నిర్విరామ సినీగీతాల విభావరి అలరించింది. ప్రముఖ గాయకుడు వంశీమోహన్‌కుమార్ ఆధ్వర్యంలో 14 గంటల పాటు 140 పాటలను మధురంగా ఆలపించి గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించారు. అనంత రం సంస్థ ప్రతినిధులు నరేందర్‌గౌడ్, వెంకటాచారి లు వంశీమోహన్ కుమార్‌కు రికార్డు పత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈశ్వర్, సుభాషిణి పాల్గొన్నారు.

– ముషీరాబాద్, ఏప్రిల్ 5

విద్యార్థి ఆత్మహత్య

అంబర్‌పేట, ఏప్రిల్ 5: డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లకుంట పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనివాసరావు తెలిపిన ప్రకారం.. జగిత్యాలకు చెందిన కె.విష్ణువర్ధన్(22) అరోరా కళాశాలలో బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. నల్లకుంట బజాజ్ ఎలక్ట్రానిక్స్ వెనుక మరో నలుగురు స్నేహితులతో కలిసి అద్దె రూమ్‌లో ఉంటున్నాడు. గురువారం రాత్రి మిగతా స్నేహితులు వేరే దోస్తు దగ్గరకు వెళ్లారు. రూమ్‌లో విష్ణువర్ధన్ ఒక్కడే ఉన్నాడు. శుక్రవారం ఉదయం మిగతా స్నేహితులు రూమ్‌కు వచ్చి పిలువగా డోరు తెరవలేదు. దీంతో కిటికీలోంచి చూడగా ఫ్యాను హుక్కుకు ఉరి వేసుకొని కనిపించాడు. వెంటనే నల్లకుంట పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

కవాడిగూడ, ఏప్రిల్ 5 : ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించి గృహోపకరణాలు దగ్ధమైన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం జరిగింది. గాంధీనగర్ ఎస్ఐ నాగరాజురెడ్డి తెలిపిన ప్రకారం.. ఎస్‌బీఐ కాలనీలోని (ఇంటి నం.1-3-18-40-22) సురేశ్ కల్యాణ్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. గృహోపకరణాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. రూ. 30 వేల నష్టం వాటిల్లిందని, ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని యజమాని సురేశ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనట్లు ఎస్ఐ నాగరాజురెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

దొంగతనాలకు పాల్పడుతున్న పాతనేరస్తుడు అరెస్టు

– రూ.4.5లక్షల బంగారు నగలు స్వాధీనం

ముషీరాబాద్, ఏప్రిల్ 5 : దొంగతనాలకు పాల్పడుతున్న పాతనేరస్తుడిని ముషీరాబాద్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ. 4.5 లక్షల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాన్ష్‌యాద వ్ కేసు వివరాలను వెల్లడించారు. లా లాపేట్‌కు చెందిన ఎరుకల అశోక్‌కుమార్‌గౌడ్ ప్రైవేటు సంస్థలో నెట్‌వర్కింగ్ ఆపరేటర్. అతడిపై పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ నెల 1న సెయింట్ పాయిస్ స్కూల్ సమీపంలో ఉండే అనంతలక్ష్మి ఉద యం తన కూతుళ్లతో షాపింగ్‌కు వెళ్లగా నిందితుడు అశోక్‌కుమార్‌గౌడ్ తాళం పగులగొట్టి ఏడు తులాల బంగారు నగలు తీసుకొని పారిపోయాడు. ఆమె ఇంటికి వచ్చి చూడగా నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చే సింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా ద ర్యాప్తు చేపట్టారు. శుక్రవారం నిందితుడిని అరెస్టు చేసి..7 తులాల బంగారు నగలు, ఫోన్, ద్విచక్ర వాహనం స్వా ధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. నిందుతుడిని పట్టుకోవడంలో కీలకం గా వ్యవహరించిన ముషీరాబాద్ పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి ఎల్. రమేశ్‌కుమార్, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ ఆర్. నిరంజన్, డీఐ ఎండీ నదీమ్ హుస్సేన్, ఎస్సై చలపతిరెడ్డి పాల్గొన్నారు.